- పాస్‌పోర్టు స్కాంలో 12 మంది అరెస్టు
- పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌కు మళ్లీ పెండ్లి
- వికారాబాద్‌లో చెత్తకుప్పలో ఆధార్‌కార్డులు
- మరుగుదొడ్ల బిల్లులు రూ.35 లక్షలు
- గురుకుల పోస్టుల భర్తీ కోసం ఏఐవైఎఫ్ ధర్నా


..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

**మయన్మార్ సరిహద్దుల్లో కంచె**

అక్రమ చొరబాట్ల నిరోధానికి చర్యలు

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటన

› 12


ఆదివారం SUNDAY 21.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 206 ‖ వెల (Price) రూ.8.00 | ఏకాదశి

ఆదివారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-05. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 7-28 వరకు. నక్షత్రం: రోహిణి తెల్లవారుజామున 3-53 వరకు. వర్జ్యం: రాత్రి 7-38 నుంచి రాత్రి 9-16 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-39 నుంచి సాయంత్రం 6-03 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-34 నుంచి సాయంత్రం 5-18 వరకు. అమృతకాలం: రాత్రి 12-34 నుంచి రాత్రి 2-13 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## సాగు నీళ్లియ్యకుంటే మనల్ని ఉరికిస్తరు

**తేల్చిచెప్పిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

చెరువుల్ని బాగుచేసి నీళ్లు నింపాలి

మోరంచపల్లికి సాయమెప్పుడు?

మంత్రుల సమక్షంలో ఎమ్మెల్యేలు గండ్ర, దొంతి మాధవరెడ్డి అసంతృప్తి

వరంగల్ ఉమ్మడి జిల్లా సమీక్షకు నలుగురు మంత్రుల హాజరు › 11

మీడియాకు అనుమతి నిరాకరణ



## సాగునీటి కోసం రాస్తారోకో

సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కారు. పాలెం వాగు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా వెంకటాపురం (ఎన్) మండలం చిరుతపల్లి ప్రధాన రహదారిపై పలు గ్రామాల రైతులు రాస్తాకోరో చేపట్టారు. ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకత్వంలో రైతులు రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు. 39 గ్రామాలకు నీరందేలా పాలెం వాగు ప్రాజెక్టును 2017లో కేసీఆర్ సర్కారు ప్రారంభించిందని రైతులు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టును పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాలువలు మరమ్మతు చేసి రైతాంగానికి నీళ్లివ్వాలని వారు డిమాండ్ చేశారు. › 11




శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల బీఆర్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్. వేదికపై పార్టీ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తలసాని, పద్మారావు, దానం నాగేందర్, గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు



## తెలంగాణను బలి పెడ్తరా?

పెత్తనం కేఆర్ఎంబీకిస్తే రాష్ట్రానికి శరాఘాతమే

తెలంగాణ ప్రాజెక్టుల భవిష్యత్తు ప్రశ్నార్థకమే

మినిట్స్‌పై అధికారులు సంతకం చేయకుంటే కేంద్రాన్ని నిలదీయండి

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లండి › 10

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచన

# కాంగ్రెస్ ఏక్‌నాథ్‌షిండే..

మోదీ-అదానీ డబుల్ ఇంజిన్.. రేవంత్ ట్రిపుల్ ఇంజిన్

లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసిపోతయ్

# రేవంత్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బీఆర్ఎస్‌పై గతంలో ఎందరో ఎన్నో నీలిగింద్రు.. ఆ అహంకారులందరూ మట్టి కరిచింద్రు

తెలంగాణను బొందపెట్టుడు మీవల్ల అయితదా?.. ముందు ఇచ్చిన హామీల సంగతి చూడండి

**ప్రజలెవరూ జనవరి కరెంటు బిల్లులు కట్టొద్దు.. ఆ బిల్లులను సోనియాకు పంపండి.. కేటీఆర్ పిలుపు**

తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతవ్ రేవంత్? తెలంగాణ తెచ్చినందుకా? అభివృద్ధి చేసినందుకా? మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా? బీఆర్ఎస్‌ను బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకుందాం.. 100 రోజుల్లో నెరవేరుస్తామన్న మీ హామీలపై ముందు దృష్టి పెట్టండి. అహంకారంతో మాట్లాడిన రేవంత్ లాంటి నాయకులను బీఆర్ఎస్ చాలా మందిని చూసింది. ఎందరో ఎన్నో నీల్గింద్రు. రెండున్నర దశాబ్దాలుగా బీఆర్ఎస్ నిలబడి, రేవంత్ లాంటివాళ్లను మట్టికరిపించింది.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్తు పథకం గృహజ్యోతి హామీని నెరవేర్చేదాకా ప్రజలెవరూ జనవరి నెల కరెంటు బిల్లులు కట్టొద్దు. బిల్లులు కట్టొద్దని ఎన్నికలకు ముందు రేవంత్, కాంగ్రెస్ నాయకులే చెప్పింద్రు. ఆ బిల్లుల్ని సోనియాగాంధీ కడుతుందని అన్నరు. కరెంటు బిల్లులు అడిగితే అధికారులకు సీఎం మాటల వీడియోలు చూపించండి. ఆ బిల్లుల్ని ఢిల్లీలోని సోనియా ఇల్లు 10 జన్‌పథ్‌కు పంపించండి.

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, బీజేపీ కలిసిపోతాయని, సీఎం రేవంత్ కాంగ్రెస్ ఏక్‌నాథ్ షిండేగా మారతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రక్తమంతా బీజేపీదేనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రేవంత్ చోటా మోదీగా మారారని విమర్శించారు. శనివారం తెలంగాణభవన్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను బొందపెడుతామన్న రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 'తెలంగాణ జెండాను › 2వ పేజీలో

## 40 రోజుల్లో 9 మంది ఆటో డ్రైవర్ల ఆత్మహత్య

› 3



› 11

## రష్మిక 'డీప్‌ఫేక్' నిందితుడి అరెస్టు

**గుంటూరులో అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు**

**ల్యాప్‌టాప్, మొబైల్ స్వాధీనం**

● దేదీప్య అయోధ్య



రాముని ప్రాణప్రతిష్ఠకు అయోధ్య ముస్తాబైంది. ఉద్విగ్న క్షణాల కోసం కోసల నగరి దీపాలు వెలిగించుకొని ఎదురుచూస్తున్నది. నూతన ఆలయం విద్యుద్దీపకాంతులతో అలరారుతున్నది. సరయూతటి వెంబడి స్వాగత భేరీలు మోగుతున్నాయి. రామధామమేకాదు యావద్దేశం రామనామంతో ప్రతిధ్వనిస్తున్నది.

# దావోస్‌లో బోగస్!

## మూలధనమే మిగలని కంపెనీ.. 8 వేల కోట్ల పెట్టుబడి పెడ్తదట!

గోడి ఇండియా ఓ ఫ్రాడ్ కంపెనీ

నష్టాల్లో ఉన్నట్టు కంపెనీయే ప్రకటించింది

జేఎస్‌డబ్ల్యూతో గతంలోనే ఒప్పందం

దాన్నే మళ్లీ పెట్టుబడిగా చెప్తున్న ప్రభుత్వం

దావోస్ పర్యటన ప్రచార ఆర్భాటమే

బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపాటు



హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): మూడేండ్ల క్రితం స్థాపించిన గోడి ఇండియా కంపెనీకి ఇప్పటివరకూ మూలధనమే మిగలలేదని, అలాంటి కంపెనీ రూ.8 వేల కోట్ల పెట్టుబడి ఎలా పెడుతుందని బీఆర్ఎస్ నేత క్రిశాంక్ ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలానికి చెందిన మహేశ్ గోడి అనే వ్యక్తి 2020లో గోడి ఇండియా కంపెనీని ప్రారంభించారని, మహేశ్వరం మండలంలో › 2వ పేజీలో





